నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకూ సాగునీరు అందిస్తాం: ఎమ్మెల్యే

చొప్పదండి, సెప్టెంబర్27: నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకూ సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నదని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గంలోని దాదాపు 27 వేల ఎకరాల నాన్ కమాండ్ ఏరియాకు సాగునీరు అందించేందుకు మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో వరద కాలువకు రూ. 248 కోట్లతో తూముల నిర్మాణానికి శుక్రవారం భూ నిర్వాసితులతో కలిసి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మోతె రిజర్వాయర్‌కు ప్రత్యామ్నాయంగా చేపట్టిన మోతె కాలువల పనులను త్వరలోనే పూర్తి చేసి ఇక్కడి రైతుల కాళ్లు కడుగుతామన్నారు. కాలువల కోసం తమ విలువైన భూములు ఇచ్చిన రైతులకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమని, వారికి పాదాభివందనాలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో భూనిర్వాసిత రైతు కుటుంబాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, గుమ్లాపూర్, కాట్నపల్లి, సాంబయ్యపల్లె, మల్లన్నపల్లె గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి పెద్దపీట

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సభ, పోషణ మహా కార్యక్రమం నిర్వహించగా, ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. అనంతరం ఇప్పనపల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజాభూమారెడ్డి, వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మీసాంబయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేశ్, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ సరస్వతి, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ సాజిదా, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, కౌన్సిలర్లు, సీడీపీవో కస్తూరి, ఏసీడీపీవో నర్సింగరాణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, శశికిరణ్మయి, తదితరులతో పాటు మండలంలోని అన్ని గ్రామాల గర్భిణులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా వయోవృద్ధుల వాక్‌థాన్

కలెక్టరేట్, సెప్టెంబర్ 27 : వచ్చేనెల 1న నిర్వహించనున్న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని వయోవృద్ధులకు శుక్రవారం నగరంలో వాక్‌థాన్ నిర్వహించారు. కార్యక్రమాన్ని మేయర్ సునీల్ రావు జెండా ఊపి ప్రారంభించారు. మహాత్మాజ్యోతిబా పూలే మైదానం నుంచి కలెక్టరేట్ వరకు సాగిన ఈ ర్యాలీలో సీనియర్ సిటిజన్స్ ఫోరం ప్రతినిధులతో పాటు వృద్ధులు పాల్గొని, ఉత్సాహంగా నడక కొనసాగించారు. కార్యక్రమంలో ఆర్‌డీవో మహేశ్, వయోవృద్ధుల సంక్షేమ సంఘాల బాధ్యులు సముద్రాల జనార్దన్‌రావు, పెండ్యాల కేశవరెడ్డి, మోసం అంజయ్య, డీడబ్ల్యూవో సరస్వతి, సీడీపీవో సబిత, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ సంపత్, డీహెచ్‌ఈడబ్ల్యూ కో ఆర్డినేటర్ శ్రీలత, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

యూఎస్ఎఫ్ఐ నాయకుల భిక్షాటన

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 27 : పెండింగ్‌లో ఉన్న రూ. 8,516 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యూఎస్ఎఫ్ఐ) కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల నుంచి తెలంగాణచౌక్ వరకు భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ఇక్కడ రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి మాట్లాడుతూ, అనేక పథకాలకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, విద్యార్థుల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ భారంగా భావించడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాహుల్ సంద గణేశ్, నగర నాయకులు అభిలాష్, శ్రీకాంత్, ఉమామహేశ్వర్, కార్తీక్, రంజిత్, సంపత్ కుమార్, శీకాంత్, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారార్‌లో అలరించిన ఫ్రెషర్స్ డే వేడుకలు

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 27 : ఎస్సారార్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్‌డే వేడుకలు అలరించాయి. ఈ కార్యక్రమానికి శాతవాహన యూనివర్సిటీ కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. హరికాంత్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఇక్కడ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యంసాని సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ నితిన్, కామర్స్ విభాగాధిపతి టి. రాజయ్య, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

కార్పొరేషన్/రాంనగర్/ తెలంగాణచౌక్/ హుజూరాబాద్ టౌన్/ హుజూరాబాద్‌రూరల్/ జమ్మికుంట/వీణవంక/ సైదాపూర్/ శంకరపట్నం/ మానకొండూర్/ మానకొండూర్‌రూరల్/ చొప్పదండి/ కరీంనగర్ రూరల్/ రామడుగు/ గంగాధర/ కొత్తపల్లి, సెప్టెంబర్ 27: స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. నగరంలో కొండా లక్ష్మణ్ విగ్రహానికి మేయర్ సునీల్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. బాపూజీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చేతి చంద్రశేఖర్, ఆరె రవిగౌడ్, ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి, అస్మత్ అలీ, జెల్లోజీ శ్రీనివాస్, ఉమాశంకర్ పాల్గొన్నారు. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పరిపాలన భవన ఆవరణలో వేడుకలకు అడిషనల్ డీసీపీ (ఎ.ఆర్) అనోక్ జై కుమార్ ముఖ్యఅతిథిగా హాజరు కాగా, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు రజినీకాంత్ (అడ్మిన్), శ్రీధర్ రెడ్డి(సంక్షేమం)తో పాటు మినిస్టీరియల్ సూపరింటెండెంట్లు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని బాపూజీ విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాశ్, జిల్లా కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు, విద్యార్థి సంఘం జిల్లా నాయకులు రాకేశ్‌చారి, యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. హుజూరాబాద్, జమ్మికుంట,

నగరంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మేయర్ సునీల్‌రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ తదితరులు

కొత్తపల్లి మున్సిపల్ కార్యాలయాల్లో బాపూజీ చిత్రపటానికి మున్సిపల్ అధ్యక్షులు తక్కళ్లపెల్లి రాజేశ్వర్ రావు, గందె రాధిక, రుద్ర రాజు, కౌన్సిలర్లు, అధికారులు, పూలమాలలు వేసి నివాళులర్పించారు. సైదాపూర్ మండలంలోని ఆకునూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, మానకొండూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వేడుకలు నిర్వహించారు. హుజూరాబాద్ మండలం సింగాపూర్‌లోని వీఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శనిగరపు రజితతో పాటు అధ్యాపకులు బాపూజీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఇల్లందకుంటలో కాంగ్రెస్ నాయకుడు వంగ రామకృష్ణ ఆధ్వర్యంలో, హుజూరాబాద్‌లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాపూజీకి నివాళులర్పించారు. శంకరపట్నం, మానకొండూర్, వీణవంక మండల తహసీల్ కార్యాలయాలతో పాటు పలు గ్రామ పంచాయతీలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో బాపూజీ జయంతి వేడుకలను నిర్వహించారు. గంగాధర మండల పరిషత్ కార్యాలయం, గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నివాళులర్పించారు. ఆయా చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో, పట్టణ పద్మశాలీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దండె రాజయ్య ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి పాల్గొని నివాళులర్పించారు. అనంతరం నేత కార్మికులు సాంబరి కనకయ్య, కొక్కుల దేవయ్యను వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి-సాంబయ్య, దండె రాజయ్య ఘనంగా సన్మానించారు. కరీంనగర్ మండలం దుర్శేడ్ గ్రామపంచాయతీ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి ఎంపీవో జగన్‌మోహన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. రామడుగు మండలంలోని వెలిచాల పద్మశాలీ సంఘ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రామడుగు సింగిల్‌విండో మాజీ చైర్మన్, శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ వీర్ల ప్రభాకర్‌రావు పాల్గొని బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గోపాల్‌రావుపేట పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు ప్రాథమిక పాఠశాలలో సుమారు 250 మంది విద్యార్థులకు పండ్ల పంపిణీ చేపట్టారు. వెలిచాలలో మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్‌రావు, ఆర్‌బీఎస్ జిల్లా మాజీ సభ్యుడు వీర్ల సంజీవరావు, పద్మశాలీ సంఘం గ్రామాధ్యక్షుడు సిరిపురం శ్రీనివాస్, పద్మశాలీ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బావిలో పడి వివాహిత మృతి

మానకొండూర్ రూరల్, సెప్టెంబర్ 27: వ్యవసాయ పనుల కోసం వెళ్లిన వివాహిత ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందింది. మానకొండూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గట్టుదుద్దెనపల్లి గ్రామానికి చెందిన మడ్డి అనిత (40) రోజు వారీగా వ్యవసాయ పనుల కోసం భర్త సమ్మయ్యతో కలిసి వారి పొలం వద్దకు వెళ్లింది. ఇద్దరూ కలిసి గడ్డి కోసి ఓ మోపు కొంత దూరాన వేసి వచ్చారు. మరో మోపు సైతం తీసుకొస్తానని వెళ్లిన అనిత, ఎంతకీ తిరిగి రాకపోవడంతో, భర్త సమ్మయ్య వెళ్లి చూడగా బావిలో జారిపడిన ఆనవాళ్లు కనబడడంతో గట్టిగా అరిచాడు. వెంటనే చుట్టు పక్కల వ్యవసాయ క్షేత్రాల వద్ద ఉన్న వారం దరూ వచ్చి బావిలో నుంచి ఆమెను బయటకు తీశారు. అప్పటికే అనిత మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

స్మార్ట్‌సిటీ పనులు త్వరగా పూర్తి చేయాలి: మంత్రి పొన్నం

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం

కార్పొరేషన్, సెప్టెంబర్ 27: కరీంనగర్‌లో స్మార్ట్‌సిటీ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ సెక్రటేరియట్‌లోని తన కార్యాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానా కిశోర్, జిల్లా అధికారులతో కలిసి సమీక్షించారు. స్మార్ట్‌సిటీ కింద మొత్తం 47 పనులు ప్రారంభించగా 25 మాత్రమే పూర్తయ్యాయని, ప్రస్తుతం 20 పనులు నడుస్తున్నాయని, రెండు ప్రారంభం కాలేదని మున్సిపల్ అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంబేద్కర్ స్టేడియంలో పెండింగ్‌లో ఉన్న పనులను నెల రోజుల్లో పూర్తి చేయించాలని ఆదేశించారు. చౌరస్తాల సుందరీకరణలో ఇష్టారీతిన అంచనా విలువ పెంచారని, వాటి వివరాలు సేకరించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ కిశోర్‌ను ఆదేశించారు. నగరంలోని డంప్ యార్డ్ విషయంలో ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ (పీఎంసీ)పై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన విధానాలు పాటించకపోవడం వల్లే తరచూ డంప్ యార్డులో మంటలు అంటుకున్నాయని, సమస్య పరిష్కారానికి మార్గాలు అన్వేషించాలని సూచించారు. మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌లో మంజూరైన నిధులు ఇప్పటి వరకు చేసిన, ఇంకా చేయాల్సిన పనుల వివరాలు తెలుసుకొన్నారు. మున్సిపల్ డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

శుక్రవారం సభలో పాల్గొన్న 14వ డివిజన్ మహిళలతో అధికారులు

కలెక్టరేట్, సెప్టెంబర్ 27 : మహిళల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్న సేవలు సద్వినియోగం చేసుకోవాలని 14వ డివిజన్ కార్పొరేటర్ దిండిగాల మహేశ్ సూచించారు. కరీంనగర్ అర్బన్ ప్రాజెక్టులోని సంతోష్‌నగర్ సెక్టార్ పరిధిలో మహిళలకు శుక్రవారం సభ, పోషణ్‌అభియాన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, మహిళల ఆరోగ్యంపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. సీడీపీవో సబిత మాట్లాడుతూ, ప్రతి మహిళా శుక్రవారం సభకు విధిగా హాజరుకావాలని సూచించారు. వైద్యాధికారి అఖిల మాట్లాడుతూ, ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రతి మహిళా ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం గర్భిణులకు సీమంతం చేయగా, ఆరుమాసాలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో సప్తగిరి లయన్స్ క్లబ్ చైర్మన్ గడప కోటేశ్‌కుమార్, కార్యదర్శి కొండం అంజిరెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి, శ్రీనగర్ ఉమెన్స్ లయన్స్‌క్లబ్ అధ్యక్షురాలు గడప నిరంజనిదేవి, వాసవీ క్లబ్ గవర్నర్ జంజం మాధవి, గైనకాలజిస్టు చేతి గ్రీష్మ, ఐత పద్మావతి, షార్వ వరలక్ష్మి, మాడిశెట్టి ఉమాదేవి, క్లబ్ సభ్యులు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం.స్వప్న, బీసీ సతీశ్, ఆర్‌పీ లలిత, అంగన్‌వాడీ టీచర్లు మమత, హరిప్రియ, శారద, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

వోవేల్స్ పాఠశాలలో కాలిగ్రఫీ పోటీలు

విద్యార్థులను అభినందిస్తున్న నిర్వాహకులు

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 27 : జిల్లా కేంద్రంలోని విద్యానగర్ వోవేల్స్ స్కూల్ విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్(కాలిగ్రఫీ) పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కాలిగ్రఫీ ట్రైనర్ కృష్ణ, కరస్పాండెంట్ జె. తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ మమత పాల్గొన్నారు.

జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్‌గా వెలిచాల

నూతనంగా ఎన్నికైన కార్యవర్గం

కొత్తపల్లి, సెప్టెంబర్ 27 : కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్‌గా వెలిచాల రాజేందర్‌రావు ఎన్నికయ్యారు. అధ్యక్ష కార్యదర్శులుగా డాక్టర్ చెన్నాడి అమిత్‌రావు, బి. మల్లేశ్‌గౌడ్‌ను ఎన్నుకున్నారు. శుక్రవారం నగరంలోని ప్రతిమ మల్టీప్లెక్స్ కాన్ఫరెన్స్ హాల్‌లో జనరల్ బాడీ సమావేశం నిర్వహించిన అనంతరం జరిగిన నూతన కార్యవర్గ ఎన్నికల్లో వారు సభ్యుల మద్దతుతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్యాట్రన్‌గా ఇ ప్రసాదరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సీహెచ్ సంపత్ రావు, వైస్ చైర్మన్‌గా పి. అనూకర్‌రావు, వైస్ ప్రెసిడెంట్‌లుగా ఎల్లాగౌడ్, మల్లేశ్, సునీల్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సుధాకర్, టెక్నికల్ చైర్మన్‌గా ఎన్ లక్ష్మీనారాయణ, రెఫరీ బోర్డు చైర్మన్‌గా డి. వీరన్న, సంయుక్త కార్యదర్శిగా ఎ. పద్మ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికకు తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ఇ. రాంచందర్, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ యోగా కోచ్ ఈ కిష్టయ్య, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కోశాధికారి ఎన్ సిద్ధారెడ్డి పరిశీలకులుగా, చొప్పదండి పీడీ కె కృష్ణ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. కొత్తగా ఎన్నికైన వారు నాలుగు సంవత్సరాల పాటు పదవుల్లో కొనసాగనున్నారు. నూతనంగా జిల్లా కబడ్డీ అసోసియేషన్‌కు ఎన్నికైన కార్యవర్గాన్ని డీవైఎస్‌వో వి. శ్రీనివాస్‌గౌడ్, పలు క్రీడా సంఘాల బాధ్యులు, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు అభినందించారు.

ట్రస్మా మద్దతు కోరిన ముస్తాక్ అలీ!

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 27 : త్వరలో జరుగనున్న కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఉన్న లక్ష్మ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ముస్తాఖ్ అలీ ఖాన్ ట్రస్మా మద్దతు కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లో ట్రస్మా అధ్యక్షుడు సాదుల మధుసూదన్‌ని కలిసి ఎన్నికలో తన గెలుపునకు సహకరించాలని విజ్ఞప్తి చేయగా, ట్రస్మా బాధ్యులు సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

పీఆర్‌టీయూ తెలంగాణ సభ్యత్వనమోదు

సైదాపూర్, సెప్టెంబర్27: ఆకునూర్ కస్తూర్బా విద్యాలయంలో పీఆర్‌టీయూ తెలంగాణ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పాటుపడుతామన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు నెల్లి ప్రవీణ్, జిల్లా నాయకులు శాంతకుమార్ సింగ్, సీఆర్‌పీ సోయం రమేశ్ తదితరులు ఉన్నారు.

క్రీడల్లో విద్యార్థులు నైపుణ్యం సాధించాలి

ఇల్లందకుంట, సెప్టెంబర్ 27: విద్యార్థులు చదువులో రాణించడంతో పాటు క్రీడల్లో నైపుణ్యం సాధించాలని ఎంఈవో రాములు సూచించారు. శుక్రవారం మండలంలోని సిరిసేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి ఎస్ జీఎఫ్ క్రీడల్లో భాగంగా వాలీబాల్ పోటీలను ప్రారభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 16 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన జట్టును స్టేట్ సెలక్షన్‌కు పంపిస్తామన్నారు. ఇక్కడ పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, సెప్టెంబర్ 27: నగరంలోని 11కేవీ బ్యాంక్ కాలనీ ఫీడర్‌లో పాడైపోయిన స్తంభాలను మారుస్తున్నందున శనివారం ఉదయం 9నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు బ్యాంక్ కాలనీలో కొంత ప్రాంతం, మెహిఫిల్ బార్ వెనక ప్రాంతం, అల్ఫోర్స్ మెయిన్ క్యాంపస్, వావిలాపల్లెలోని కొంత ప్రాంతానికి విద్యుత్ సరఫరా ఉండదని టౌన్-1 ఏడీఈ సాయినేని నరేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

చామనపల్లిలో పర్యటించిన పంచాయతీ రాజ్ జాయింట్ కమిషనర్

కరీంనగర్ రూరల్, సెప్టెంబర్ 27: చామనపల్లి గ్రామంలో పంచాయతీ రాజ్ జాయింట్ కమిషనర్ శ్రీనివాస్ పర్యటించారు. చామనపల్లి జాతీయ పంచాయతీ అవార్డు పోటీలో ఉండడంతో గ్రామంలోని పారిశుధ్యం, సెగ్రిగేషన్ షెడ్డు, నర్సరీ, వైకుంఠధామం, ప్లాంటేషన్ తదితర ప్రాంతాలతోపాటు గ్రామ పంచాయతీలోని రికార్డ్స్, రిపోర్ట్స్‌ను పరిశీలించారు. ఇక్కడ జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, ఎంపీడీవో సంజీవరావు, ఎంపీవో జగన్‌మోహన్‌రెడ్డి, ఏపీవో శోభ, పంచాయతీ కార్యదర్శి మహేందర్, ఎంపీఎం ప్రసాద్, గ్రామాధికారులు పాల్గొన్నారు.

సొంత ఖర్చుతో రోడ్డుకు మరమ్మతులు

గంగాధర, సెప్టెంబర్ 27: మండలంలోని చెర్లపల్లి(ఆర్) గ్రామానికి చెందిన రోడ్డు పూర్తిగా దెబ్బతిని ప్రయాణానికి ఇబ్బందికరంగా మారింది. ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో గ్రామానికి చెందిన న్యాయవాది ఎట్టెపు కనకయ్య శుక్రవారం సొంత ఖర్చుతో గుంతల్లో మట్టి పోయించి రోడ్డుకు మరమ్మతులు చేయించాడు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గ్రామాన్ని సందర్శించి సమస్యను పరిష్కరించాలని కోరారు. కాగా, రోడ్డుకు మరమ్మతులు చేయించిన కనకయ్యను గ్రామస్తులు అభినందించారు.

వచ్చునూర్ చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే

తిమ్మాపూర్ రూరల్, సెప్టెంబర్ 27: వచ్చునూర్ గ్రామ చెరువు మత్తడి వల్ల పట్టా భూములు మునుగుతున్నాయని రైతులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకురాగా, శుక్రవారం రైతులు, అధికారులతో కలిసి ఆయన చెరువును పరిశీలించారు. తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

సిర్సపల్లిలో తెలంగాణ వైద్య మండలి పరిషత్ మెంబర్ తనిఖీలు

హుజూరాబాద్ రూరల్, సెప్టెంబర్ 27: సిర్సపల్లి గ్రామంలో తెలంగాణ వైద్య మండలి పరిషత్ మెంబర్, పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ నరేశ్ కుమార్ శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. గ్రామంలో ఓ నకిలీ ఆర్ఎంపీ రోగులకు యాంటీ బయోటిక్స్, స్టిరైడ్స్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అందిస్తున్నట్లు తనిఖీల్లో వెల్లడైంది. సదరు వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తెలంగాణ వైద్య మండల చైర్మన్‌కు సిఫారసు చేయనున్నట్లు నరేశ్ కుమార్ తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOTS FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

LOST

★Potti Vinod, S/o. Yellaiah, H.No. 9-9, R/o Avunoor, Musthabad mandal, Rajanna Sircilla Dist. my passport No. P5890543 Lost by travelling any one found call me: 9391315002.
NTK-000

LOST

★Busa Ravi Narayana, S/o. Busa Narayana Rajaiah, H.No. 1-9-438/1, Ramnagar, Mandal & Town, Metpally, Dist. Jagityala my passport No. K6888521 passport cover Fell somewhere on the way, we request that those found can kindly Information, Cell: 90820 76823.
NTK-333487

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

జూనియర్ కళాశాలల జిల్లాస్థాయి క్రీడాపోటీల షెడ్యూల్

కొత్తపల్లి, సెప్టెంబర్ 27 : 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) అండర్-19 జూనియర్ కళాశాలల జిల్లాస్థాయి క్రీడాపోటీలు, సెలక్షన్స్‌కు సంబంధించిన షెడ్యూల్‌